# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

prajakshetram.in



అతి కొద్ది కాలంలోనే ఆదరణ పొందిన 'ప్రజాక్షేత్రం'
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని మండలాల వారిగా
నియోజకవర్గాల వారిగా, జిల్లాల వారిగా

రిపోర్టర్లు కావలెను

అనుభవం గలవారికి ప్రాధాన్యం ఇవ్వబడును

ప్రజాక్షేత్రం

కాల్ : 9177920459



సంపుటి - 01 | సంచిక - 185 | హైదరాబాద్ | సోమవారం | 06- 01 -2025 | పేజీలు - 6 | వెల.4/-


# నిరుద్యోగులకు శుభవార్త..

## - జాబ్ క్యాలెండర్‌పై సీఎం రేవంత్ కీలక ప్రకటన



**హైదరాబాద్ జనవరి 05(ప్రజాక్షేత్రం):**

జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేసేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రజాభవన్‌లో రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం కార్యక్రమం నిర్వహించారు. రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. సివిల్స్ మెయిన్స్ ఉత్తీర్ణత సాధించిన 20 మందికి ఆర్థిక సాయం అందజేశారు. సివిల్స్ ఇంటర్వ్యూకు ఎంపికైన ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. సింగరేణి ఆధ్వర్యంలో సివిల్స్ అభ్యర్థులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసమే తెలంగాణ సాధించుకున్నామని చెప్పారు. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీ లేకపోవడంతో నిరుద్యోగులు ఎంతో నష్టపోయారని .. అలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. సివిల్స్‌లో తెలంగాణ రాష్ట్ర అభ్యర్థులు ఎక్కువ మంది రాణించాలని తమ ప్రభుత్వ ఉద్దేశమని చెప్పారు. బీహార్ నుంచి అత్యధికంగా సివిల్స్‌లో రాణిస్తున్నారని అన్నారు. అలాంటి ప్రత్యేక శ్రద్ధ తెలంగాణ రాష్ట్రంలో కూడా ఉండాలని, వారికి ఆర్థికంగా సహకారం అందించాలని రాజీవ్ సివిల్స్ మిగతా 2లో...

# సింగరేణి అనేది తెలంగాణకు తలమానికం

## - ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



2 లో

# దేశంలో చక్రం తిప్పుతానని ఎక్కడ ఉన్నావ్ కేసీఆర్..

## - బండి సంజయ్ మాస్ సెటైర్లు



**హైదరాబాద్ జనవరి 05(ప్రజాక్షేత్రం):**

రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ ఎలా టైం పాస్ చేసి మోసం చేసిందో అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రకటనలతో మోసం చేస్తున్నారని ఆరోపించారు.రోడ్లు, రైల్వే, ఎయిర్ పోర్ట్‌లు బాగుపడితేనే దేశం అభివృద్ధి చెందుతుందని కేంద్ర హోం శాఖ మంత్రి బండి సంజయ్ తెలిపారు. అమెరికా లాంటి దేశాల్లో కూడా ఈ రంగంలో అభివృద్ధి సాధించిందని అన్నారు అందుకే భారతదేశాన్ని కూడా అగ్ర రాజ్యంగా మార్చాలనే లక్ష్యంతోనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఆదివారం హైదరాబాద్‌లోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ... కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆధ్వర్యంలో రోడ్ల నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలు విడుదల చేశారని ప్రకటించారు. గ్రామాల నుంచి నగరానికి, రాజధాని వరకు రోడ్డు నిర్మాణం చేస్తున్నారని తెలిపారు.పదేళ్లలో తెలంగాణకు రూ.32వేల కోట్లు రైల్వే కోసం విడుదల చేశారని గుర్తుచేశారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను రూ.720కోట్లతో అభివృద్ధి మిగతా 2లో..

# రైతులు తిరగబడతారని కాంగ్రెస్‌కు భయం పట్టుకుంది

## : మాజీ మంత్రి హరీష్ రావు

**హైదరాబాద్ జనవరి 05(ప్రజాక్షేత్రం) :**



రైతులు ఎక్కడ తిరగబడతారో అని.. మంత్రుల పర్యటనల్లో భారీగా పోలీసులను మోహరించి ఎన్నాళ్ళు తప్పించుకుంటారు అని మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు మండిపడ్డారు. ఆదివారం ఎక్స్ వేదికగా ప్రభుత్వంపై మండిపడ్డారు. హన్మకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని, ఇతర నాయకులను నిర్భంధించడాన్ని తీవ్రంగా మిగతా 2లో...

# అయ్యప్ప సొసైటీలో భవనాలు ఎందుకు కూల్చివేశామంటే.. రంగనాథ్ క్లారిటీ



2 లో

# చంద్రబాబు ఆ పదవి ఆఫర్ చేశారు



## - మంద కృష్ణ మాదిగ కీలక వ్యాఖ్యలు

**సిద్దిపేట జిల్లా జనవరి 05(ప్రజాక్షేత్రం):**

సాధించిన వర్గీకరణను అమలు కాకుండా కొంతమంది అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ మండిపడ్డారు. రాజకీయ పార్టీల ప్రధాన నాయకులతో తనకు వ్యక్తిగతంగా సంబంధాలు ఉన్నాయని తెలిపారు. తన జాతి బిడ్డల కోసమే తన వ్యక్తిగత సంబంధాలు ఉపయోగపడ్డాయని మంద కృష్ణ మాదిగ అన్నారు. బీసీ వర్గీకరణ జరిగినప్పుడు ఎస్సీ వర్గీకరణ జరగడం న్యాయమేనని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ అన్నారు. ఆదివారం గజ్వేల్ పట్టణంలో ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగ ఉపకులాల ఆత్మీయ సమ్మేళనం మిగతా 2లో...

# తెలంగాణలో సంక్రాంతికి వారం రోజులు సెలవులు



**హైదరబాద్,జనవరి 05(ప్రజాక్షేత్రం):**

తెలంగాణలో సంక్రాంతి సెలవులపై ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసిందితెలంగాణలో సంక్రాంతి సెలవులపై ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది స్కూళ్లకు జనవరి 11 నుంచి 17 వరకు, జూనియర్ కాలేజీలకు 11 నుంచి 16 వరకు హాలిడేస్ ప్రకటించింది. పాఠశాలలు తిరిగి జనవరి 18న (శనివారం) తెరుచుకోనున్నాయికాగా,అకడమిక్ క్యాలెండర్ ప్రకారం జనవరి 13 నుంచి సెలవులు ఉండగా తాజాగా రెండు రోజులు ముందుగానే సెలవులు ప్రకటించింది.

# నిరుద్యోగులకు శుభవార్త..


మెదటిపేజీ తరువాయి

అభయహస్తం ద్వారా రూ.లక్ష సాయం అందిస్తున్నామని ప్రకటించారు. ఇది ఆర్థిక సాయం కాదు%ౌ% ప్రభుత్వం వారికి అందిస్తున్న ప్రోత్సాహంగా భావించాలని అన్నారు. కష్టంతో కమిట్మెంట్ ఉంటేనే విజయం వరిస్తుందని చెప్పారు. ఇంటర్వ్యూకు వెళ్లే ప్రతీ ఒక్కరూ సివిల్స్‌లో సెలెక్ట్ అవ్వాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటి ఏడాదిలోనే 55143 ఉద్యోగ నియామకాలు చేపట్టామని గుర్తుచేశారు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. 14 ఏళ్లుగా గ్రూప్ 1 పరీక్ష నిర్వహించలేని.. కానీ తాము అడ్డంకులను, కుట్రలను అధిగమించి 563 గ్రూప్ 1 ఉద్యోగాలకు పరీక్షలు నిర్వహించామని ఉద్ఘాటించారు. మార్చి 31 లోగా 563 గ్రూప్ 1 ఉద్యోగాల నియామకాలను పూర్తిచేయబోతున్నామని స్పష్టం చేశారు. ఈ ప్రభుత్వం ఆలోచించేది యువత భవిష్యత్ కోసమే అని చెప్పారు. సివిల్స్‌కు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులను అన్నిరకాలుగా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. దేశంలో అత్యధికంగా మన రాష్ట్రం నుంచి సివిల్స్‌లో ఎంపికవుతారని గర్వంగా చెప్పుకునే స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్ విశ్వనగరంగా ఎదుగుతోందని అన్నారు. గ్లోబల్ సిటీ హైదరాబాద్‌లో అవకాశాలు ఎక్కువ అని చెప్పారు. తెలంగాణలో పెట్టుబడులకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయన్నారు. తెలంగాణకు అత్యధిక పెట్టుబడులు రావాలని చెప్పారు. ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు.

తమ ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ముందుకు వెళ్తుందని అన్నారు. అభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## అమ్మాయితో ఓయో రూమ్‌కు వెళ్తున్నారా..

### - మీ ఆశలు ఇక గల్లంతే..




హైదరాబాద్ జనవరి 05 (ప్రజాక్షేత్రం):

పెళ్లికి ముందే ప్రైవసీ కోసం ఎక్కువమంది ఎంచుకునే ఆప్షన్ ఓయో రూమ్స్. వివాహంతో సంబంధం లేకుండా పరస్పర అంగీకారంతో శారీ రక సంబంధం కలిగిన వ్యక్తులు ఒయో రూమ్స్‌కు వెళ్తుంటారు. స్త్రీ, పురు షుల గుర్తింపు కార్డు చూపించి, టారిఫ్ చెల్లిస్తే ఎటువంటి అభ్యం తరం చెప్పకుండా రూమ్స్ కేటాయిస్తారు. ఎక్కువమంది కాలేజీ అబ్బాయి లు, అమ్మాయిలు ఓయో సర్వీసెస్ ఉపయోగించుకుంటున్నారు. కొందరు ఓయో సర్వీసెస్‌ను తప్పుపడుతున్నారు. తమ పిల్లలు చెడిపోవడానికి ఇవి కారణమవుతున్నాయని విమర్శించేవాళ్లు ఉన్నారు. గత కొన్నేళ్లుగా ఓయో హాస్పిటాలిట సేవలను అందిస్తోంది. తక్కువ ధరకే రూమ్స్ అందించ డంతో ఓయో సర్వీసెస్ తక్కువకాలంలో అందరినీ ఆకర్షించాయి. అదే సమయంలో కపుల్స్ కాకపోయినా పరస్పర అంగీకారంతో అమ్మాయి, అబ్బాయి ఒకే రూమ్‌లో ఉండేందుకుఓయో హోటల్స్ అనుమతిస్తుం డటంతో వీటికి డిమాండ్ పెరిగింది. ఇటీవల కాలంలో చోటుచేసుకుం టున్న ఘటనల దృష్ట్యా ఓయో హోటల్స్ యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది.

**వారికి నో ఎంట్రీ..**

ఓయో హోటల్స్‌లో రూమ్ బుక్ చేసుకోవడం ఎంతో ఈజీ. ఓయో యాప్‌లో రూమ్ బుక్ చేసుకుని, నేరుగా హోటల్‌కు వెళ్తే గది కేటాయిస్తారు. రూమ్‌లో ఉండే వ్యక్తుల గుర్తింపు కార్డు జిరాక్స్ హోటల్ రిసెప్షన్‌లో సమర్పించాల్సి ఉంటుంది. అంతేతప్ప మిగిలిన ఏ వివరాలు అడగరు. ముఖ్యంగా ప్రైవసీ కోరుకునేవారికి ఓయో రూమ్స్ అనువైన ప్రదేశంగా చెబుతారు. ఇప్పటివరకు ఎవరైనాఓయోలో రూమ్ బుక్ చేసుకునే వెసులుబాటు ఉండగా.. తాజాగా ఒయో పెళ్లి కాని జంటలకు రూమ్స్ ఇవ్వబోమనే కొత్త రూల్ తీసుకొచ్చింది. ఓయో తీసుకొచ్చిన నూతన చెక్ ఇన్ పాలసీలో పెళ్లి కాని జంటలు రూమ్‌ను బుక్ చేసుకునే అవకాశం ఉండదు. ఈ నిబంధనలను తొలుత ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో అమలు చేస్తోంది. ఆ తర్వాత ఈ విధానాన్ని దేశమంతా విస్తరించే ఛాన్స్ ఉంది. ఇకనుంచి రూమ్ బుకింగ్ సమయంలో జంటలు తమ పెళ్లిని నిర్ధారించే గుర్తింపు కార్డును సమర్పించాలి. సురక్షితమైన, బాధ్యతాయుతమైన హాస్పిటాలిటీకి తాము కట్టుబడి ఉన్నామని ఓయో నార్త్ ఇండియా హెడ్ పవాస్ శర్మ తెలిపారు.

**గుర్తింపు చూపిస్తే..**

ఎవరైనా జంటలు ఓయోలో రూమ్స్ బుక్ చేసుకోవాలంటే వివాహ ధృవీకరణ లేదా, కపుల్స్‌గా ధృవీకరించే ఏదైనా పత్రాన్ని సమర్పించాల్సి ఉంటుంది. గతంలో వలె రూమ్స్ బుక్ చేసుకునే విధానంలో స్వల్ప మార్పులు చేసినట్లు తెలుస్తోంది. ఓయో నిర్ణయాన్ని కొందరు స్వాగతిస్తుండగా.. ప్రేమికులకు మా త్రం ఇది షాకింగ్ అనే చెప్పుకోవాలి. జంటగా ధృవీకరించే పత్రాలు బుకింగ్ సమయంలో సమర్పించకపోతే వారికి రూమ్ బుక్ కాదనే చెప్పుకోవాలి.

## అయప్ప పొసైటీలో భవనాలు ఎందుకు కూల్చివేశామంటే.. రంగనాథ్ క్లారిటీ

హైదరాబాద్ జనవరి 05(ప్రజాక్షేత్రం):

మాదాపూర్ లోని అయ్యప్ప సొసైటీ లో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన ఐదంతస్తుల భవనాన్ని ఆదివారం ఉదయం హైడ్రా అధికారులు కూల్చివేశారు. అయ్యప్ప సొసైటీలో 684 గజాల స్థలంలో ఐదంతస్తుల భవనాన్ని అక్రమంగా ఓ వ్యక్తి నిర్మించాడు. జీహెచ్ఎంసీ నోటీసులు, తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు పట్టించుకోకుండా సెల్లార్, గ్రౌండ్‌ఫ్లోర్‌తోపాటు ఐదంతస్తుల బిల్డింగ్‌ను ఓ వ్యక్తి కట్టారు. దీనిపై స్థానికుల నుంచి పెద్దఎత్తున ఫిర్యాదులు అందడంతో హైడ్రా అధికారులు ఈ చర్యలు చేపట్టారు. ఈ కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ క్లారిటీ ఇచ్చారు. తన కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి అయ్యప్ప సొసైటీలో కూల్చివేతలకు గల కారణాలను వివరించారు. గతంలో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకే బిల్డింగ్ కూల్చేశామని స్పష్టం చేశారు. అక్రమంగా నిర్మించిన ఈ బిల్డింగ్‌ను గతంలో జీహెచ్ఎంసీ పాక్షికంగా కూల్చేసిందని చెప్పారు. హైకోర్టు ఆదేశాలు పట్టించుకోకుండా బిల్డింగ్‌ను ఓ వ్యక్తి నిర్మించారని తెలిపారు. అయ్యప్ప సొసైటీలో చాలావరకు అక్రమ నిర్మాణాలే ఉన్నాయని తేల్చిచెప్పారు. అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణాలకు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి రిపోర్ట్ పంపుతామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన బిల్డింగ్స్‌లో రెస్టారెంట్లు, హాస్టల్స్ ఉన్నాయని తెలిపారు. వేలాది మంది స్టూడెంట్స్, ఐటీ ఉద్యోగులు ఈ హాస్టల్స్‌లో ఉంటున్నారని అన్నారు. ఈ హాస్టల్స్ వల్ల ప్రతీ రోజూ అయ్యప్ప సొసైటీలో డ్రైనేజ్, సీవరేజ్ ఓవర్ ఫ్లో అవుతుందని చెప్పారు. ఆయా బిల్డింగ్స్‌కి ఎలాంటి పర్మిషన్లు లేవు, ఫైర్ సేఫ్టీ కూడా లేదని చెప్పారు. అయ్యప్ప సొసైటీలో అక్రమంగా నిర్మించిన బిల్డింగ్స్, నిర్మాణ దశలో ఉన్న బిల్డింగ్స్‌పై జీహెచ్ఎంసీ కమిషనర్‌తో రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మీటింగ్ తర్వాత చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు.

## చంద్రబాబు ఆ పదవి ఆఫర్ చేశారు

మెదటిపేజీ తరువాయి


జరిగింది. ఈ సమ్మేళనంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ, ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ.. సాధించిన వర్గీకరణను అమలు కాకుండా కొంతమంది అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నా రని మండిపడ్డారు. 30 ఏళ్లుగా అలుపెర గకుండా పోరాటం చేసి సాధించుకున్న వర్గీకరణను అడ్డుకోవాలని చూస్తున్నారని అన్నారు. రాజకీయ పార్టీల ప్రధాన నాయకులతో తనకు వ్యక్తిగతంగా సంబంధాలు ఉన్నాయని తెలిపారు . తన జాతి బిడ్డల కోసమే తన వ్యక్తిగత సంబంధాలు ఉపయోగ పడ్డాయన్నారు. 1998లోనే తనకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంపీగా చేసే అవకాశం కల్పించిన.. తాను నిరాకరించానని మంద కృష్ణ మాదిగ గుర్తుచేశారు. 30 ఏళ్ల పోరాటంలో ఎన్నో అడ్డంకులు ఎదుర్కొని ముందుకెళ్లామని చెప్పారు. ఏపీలోనీ మాదిగ పల్లెలో సీఎం చంద్రబాబు పర్యటనలో చిన్న పిల్లలతో మాట్లాడుతూ బాగా చదువుకోండి త్వరలోనే ఎస్సీ వర్గీకరణ చేయబోతున్నానని చెప్పారని అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం అన్ని రాజకీయ పార్టీలతో సంబంధాలను ఏర్పాటు చేసుకున్నామని చెప్పారు. ఏ రాజకీయ పార్టీలో తాను లేను.. కానీ అందరితో సంబంధాలు ఉన్నాయని అన్నారు. తన జాతి బాగుకోసమే తాను సంబంధాలు ఏర్పాటు చేసుకున్నానని తెలిపారు. జనాభాలో మాదిగలు అన్ని రంగాల్లో వెనకబడి ఉన్నారన్నారు. 30 ఏళ్లలో తాను ఏ రాజకీయ పార్టీ కండువా వేసుకోలేదని స్పష్టం చేశారు. తాను ఏ పార్టీకి వ్యతిరేకం కాదు.. సానుకూలం కాదని అన్నారు. పదవు లు ముఖ్యం కాదని తన ప్రయాణం కొనసాగుతుం దన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగితేనే తన జాతికి న్యాయం జరుగుతుందనే తాను పోరాటం చేస్తున్నానని అన్నారు. నాలుగేళ్లు వర్గీకరణ అమలు జరిగినప్పుడే మన బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయని గుర్తుచేశారు. 1997లో వర్గీకరణ జరిగిందని.. రెండు నెలల్లోనే దానిని రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తర్వాత మళ్లీ ఐదేళ్లు వర్గీకరణ అమలు జరిగితే దానిని 2004లో మళ్లీ రద్దు చేయించారని మంద కృష్ణ మాదిగ వాపోయారు. 2023లో ఎస్సీ వర్గీకరణ కోసం సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. ఆనందం ఆవిరి చేసే కుట్రలు ఇప్పుడు జరుగుతున్నాయని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ కోసం ఎన్ని అడ్డంకులు ఎదురైనా అంతిమ విజయం తమదేనని చెప్పారు. దేశంలో అన్ని రాష్ట్రాల కంటే ముందే తెలంగాణలో వర్గీకరణ అమలు చేస్తానని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని గుర్తుచేశారు. ఇచ్చిన మాట నిలుపుకోకుండా కమిషన్‌ల పేరుతో కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా వర్గీకరణ అంశం ఉందని తెలిపారు. మాలల ఒత్తిడితోనే వర్గీకరణ అమలు జరగడం లేదన్నారు. మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక శక్తులను తెరచాటున ఉన్న వాళ్లు నేడు ముందుకు వచ్చి అడ్డుకుని తీరుతామని ప్రకటిస్తున్నారని అన్నారు. వచ్చే నెల 2వ తేదీన లక్ష డప్పులతో హైదరాబాద్ దద్దరిల్లేలా భారీ సభ నిర్వహిస్తామని ప్రకటించారు. డప్పు మాదిగల సంస్కృతికి వాయిద్యమని.. తమకు ఎస్సీ వర్గీకరణ అనివార్యమని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు.

## ప్రభుత్వ భూములు పట్టాగా మార్చి రిజిస్ట్రేషన్

- 48 ఎకరాలకు మిగిలింది 3 ఎకరాలు మాత్రమే
- రెవెన్యూ అధికారులు ఎందుకు సైలెంట్‌గా ఉన్నారు.?
- మన్సాన్ ల్లి 189 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిలో రిజిస్ట్రేషన్లు
- పట్టించుకోని సంబంధిత రెవెన్యూ అధికారులు

కొండాపూర్ జనవరి 05(ప్రజాక్షేత్రం):

ప్రభుత్వ భూములను ప్రభుత్వాధికారులు కాపాడుతున్నారా..? లేక ప్రవేట్ వ్యక్తులకు కట్టబెడుతున్నారా..? అనే ప్రశ్నలు వెలుగులోకి వస్తున్నాయి. పేదరికం పోవాలనే తపనతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిర గాంధీ హయంలో సీలింగ్ యాక్టు తీసుకొచ్చి అసైన్డ్ భూములు పంపిణీ చేయడం జరిగింది. ఈ భూమిని సాగు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న రైతుల పొట్ట గోడుతూ రియార్టర్ తో కుమ్మక్కై ఆరు కాయలు, మూడు పూవ్వులు ముడులతో ప్రభుత్వాధికారులు అసైన్డ్ భూములను పట్టాలోకి మార్పు చేస్తున్నారు. దీంతో రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం లేకుండా పోయింది. కొండాపూర్ మండల పరిధిలోని మన్సాన్ పల్లి గ్రామ శివారులోని శంకర్ పల్లి, వికారాబాద్ కు వేల్స్ రహదారి పక్కనే సుమారు 7ఎకరాల ప్రభుత్వ భూమిని రియార్టర్ లు కబ్జా చేశారు. మన్సాన్ పల్లి గ్రామంలోనే సర్వే 189 నెంబరులో 48ఎకరాల 12గుంటల భూమి అసైన్డ్ భూమి ఉంది. ఈ భూమి పేదల బ్రతుకు దెరువుకోసం ప్రభుత్వం పంపిణీ చేస్తే ప్రభుత్వ అధికారులు మూడుపులకు ఆశపడి ప్రవేట్ వ్యక్తుల పేర్ల మీదకు మారుస్తున్నారు. ఆ ప్రభుత్వ భూమి లో పోరంబోకు, ఇనాం, అసైన్డ్ భూముల పేరిట ప్రభుత్వ భూములు న్నాయి. ఈ



//TRANSLATION FROM MARATHI MODI TO ENGLISH//

Jamabandi Kadil Register form No.64

VILLAGE: MANSANPALLY

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| 184 | Sarkari | 9-11 | | Kachiri Pedda Ramulu | 9-11 | 19 | | 9-11 |
| 185 | Sarkari | 16-18 | | Kummari Veera | 16-18 | 16 | | 16-18 |
| 186 | Sarkari | 13-26 | | Kachiri Pedda Ramulu | 13-26 | 20 | | 13-26 |
| 187 | Sarkari | 6-34 | | Narayya S/o. Nagayya | 6-34 | 7 | | 6-34 |
| 188 | Sarkari | 11-28 | | Kummari Yalliga | 11-28 | 19 | | 11-28 |
| 189 | Sarkari | 48-12 | 48-12 | Porambok Kanchya | | | | |
| 190 | Sarkari | | | Mal Reddy | 9-15<br>97-5 | 3-8<br>145 | | 9-15<br>97-5 |

//TRANSLATION FROM MARATHI MODI TO ENGLISH//

VETERAN TYPEWRITING INSTITUTE NAMPALLY STATION ROAD
TRANSLATOR

భూములను రియార్టర్ లకు ప్రభుత్వాధికారులు చేతులు కలిపి రైతుల పేరుమీద ఉన్న భూములను రియార్టర్ ల పేరు మీదకు మారు- స్తున్నారు. ఇదే న్యాయమని అడిగితే మాకు తెలియదు అని అధికారులు జవాబు ఇస్తున్నారు. అందరు శాఖహారులే రొయ్యల ముల్లు ఏడపాయే అని రైతులు అంటున్నారు. ప్రభుత్వ భూమి కొన్న, అమ్మిన నేరమే అని ప్రభుత్వం అంటుంది. రైతులకు ఇంత అన్యాయం జరుగుతున్న ఏర్వరు పట్టించుకుంటున్నారని పలువురు అనుకుంటున్నారు.




### - ప్రభుత్వ వాహనాల్లపై రాళ్ల దాడి, ఏం జరిగింది?

ఆదిలాబాద్ జనవరి 05 (ప్రజాక్షేత్రం):

కార్డెన్ సెర్చ్‌కు వెళ్లిన పోలీసులు, అటవీశాఖ సిబ్బందిపై గ్రామస్తుల తిరుగుబాటు చేశారు. అధికారుల వాహనాలపై రాళ్లతో దాడి చేశారు. పరిస్థితి గమనించిన అధికారులు ఆ ప్రాంతం నుంచి వెళ్లిపోయారు. అసలేం జరిగింది? ఈ ఘటన జరిగింది ఎక్కడ? అనే లోతుల్లోకి ఒక్కసారి వెళ్దాం. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలం కేశవపట్నం గ్రామం ఈ ఘటనకు వేదికైంది. కార్డెన్ సెర్చ్ నిర్వహించేందుకు అధికారులు అక్కడికి వెళ్లారు. ఇళ్లల్లో లభించిన కలప, ఫర్నీచర్ స్వాధీనం చేసుకునేందుకు సిద్ధమయ్యారు. దీన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు. అక్కడితో ఆగలేదు.. కోపంతో రెచ్చిపోయిన గ్రామస్తులు అటవీ శాఖ అధికారుల వాహనాలపై దాడికి దిగారు. పరిస్థితి గమనించిన అధికారులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. మొదట గ్రామంలో భారీగా కలప నిల్వలు ఉన్నాయంటూ అధికారులకు సమాచారం వెళ్లింది. అడవిలో లభించిన ఖరీదైన కలపతో రకరకాల ఫర్నిచర్ తయారు చేస్తున్నారు. ఈ విషయం తెలియగానే సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో బీట్ ఆఫీసర్ జాదవ్‌పై దాడి చేశారు కేశవపట్నం గ్రామస్తులు. ఈ విషయం తెలియగానే ఆ గ్రామానికి పోలీసులు, అటవీశాఖ సిబ్బంది అక్కడికి చేరుకున్నారు. గ్రామస్తులంతా ఏకమై పోలీసులు, ఫారెస్ట్ సిబ్బంది, వాహనాలపై దాడికి దిగారు. పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. పరిస్థితి గమనించిన అధికారులు గ్రామం నుంచి వెళ్లిపోయారు. కలప వ్యవహారంలో గ్రామస్తులకు-ఫారెస్ట్ అధికారుల మధ్య వివాదం నలుగుతున్న విషయం తెల్సిందే.

## దేశంలో చక్రం తిప్పుతానని ఎక్కడ ఉన్నావ్ కేసీఆర్..

మెదటిపేజీ తరువాయి

చేస్తున్నామని తెలిపారు. రూ.350కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. సోమవారం వర్చువల్‌గా రైల్వే టెర్మినల్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభిస్తారని చెప్పారు. గూడ్స్ రైళ్లు ఇక్కడ నుంచి ప్రయాణం చేస్తాయని వివరించారు. 25 రైళ్ల రాకపోకలు కూడా రేపటి నుంచి ప్రారంభం కానున్నాయని అన్నారు.

**కాంగ్రెస్ టైం పాస్ చేస్తోంది..**

ఎన్డీఏ తెలంగాణ అభివృద్ధికి సహకరిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధపు మాటలతో మోసం చేస్తుందని ధ్వజమెత్తారు. ఏడాదిగా కాంగ్రెస్ టైం పాస్ చేసిందని విమర్శించారు. ఫాం హౌస్, డ్రగ్స్, ఫార్ములా ఈ రేసింగ్ కేసు అంటూ టైం పాస్ చేస్తున్నారని మండిపడ్డారు. పాలన ఎలా చేయాలనే దానిపై కాకుండా మోసంతో రెండోసారి ఎలా గెలవాలో ప్లాన్ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. లోకల్ బాడీ ఎన్నికలు రావడంతోనే సీఎం ఈ ప్రకటనలు చేస్తున్నారని చెప్పారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి రావాలంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. గతంలో బీఆర్ఎస్ పార్టీ ఎలా టైం పాస్ చేసి మోసం చేసిందో అదే తరహాలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ప్రకటనలతో మోసం చేస్తున్నారని ఆరోపించారు. తమను గెలిపిస్తే రైతు భరోసా రూ.15వేలు ఇస్తామని కాంగ్రెస్ నేతలు చెప్పారన్నారు. ఈ ప్రకటనతో రైతులు అందరూ కాంగ్రెస్‌కు ఓటేశారని చెప్పారు. రూ.15 వేలు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పుడు రూ.12వేలు ఇస్తామని ఎలా చెబుతుందని ప్రశ్నించారు. ఇప్పటి వరకు రూ.18వేలు రైతుల అకౌంట్లో వేయాలని డిమాండ్ చేశారు. ఎప్పటి వరకు వేస్తారో చెప్పాలని నిలదీశారు. రూ. 12600కోట్లు రైతులకు రైతు భరోసా కింద ఇవ్వాలని కోరారు.

**రైతు బోనస్ 25శాతం అందలేదు..**

రైతు బోనస్ కూడా 25శాతం రైతులకు అందలేదని చెప్పారు. నిరుద్యోగ యువతకు 40 లక్షల మందికి రూ.48వేలు బకాయి పడ్డారన్నారు. రూ.19,200 కోట్లు ఖర్చు అవుతుంది.. ఎప్పుడు ఇస్తారు.. ఎలా ఇస్తారో చెప్పాలని అడిగారు. జనవరి 26వ తేదీ లోపు సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని అన్నారు. మహిళలకు ఇస్తానన్న రూ.2,500లు ఎప్పుడు ఇస్తారని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి అంటే లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అవుతుందని చెప్పారు. ఎక్కడ నుంచి తెస్తారో స్పష్టం చేయాలన్నారు. అన్ని వర్గాల ప్రజలను రేవంత్ ప్రభుత్వం మోసం చేస్తుందని ఆరోపించారు. ఇప్పటికే రూ.70వేల కోట్లు అప్పు చేశారని అన్నారు. బడ్జెట్‌లో చెప్పిన దానికంటే ఎక్కువ అప్పు చేశారని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వం రూ. 6లక్షల కోట్లు అప్పు చేసింది.. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రూ. 6 లక్షల కోట్ల అప్పు చేస్తుందని ఆరోపించారు. తెలంగాణను శ్రీలంకలాగా మార్చేస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో 30వేల కోట్ల రూపాయలు అప్పు కావాలని ఆర్బీఐ వద్దకు రేవంత్ ప్రభుత్వం వెళ్లింది నిజం కాదా అని బండి సంజయ్ ప్రశ్నించారు.

**భూములు తాకట్టు పెడుతున్నారు..**

"భూములు తాకట్టు పెట్టి రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం చూస్తోంది. రైతు భరోసా పూర్తిగా ఒక బోనస్. స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత ఇక రైతు భరోసా వేయరు. కాంగ్రెస్‌కు రైతు ఓటేసే ప్రసక్తే లేదు.. మిగతా వారు వద్దనుకుని వదిలేస్తుంది కాంగ్రెస్ పార్టీ. మిగతా వర్గాల ప్రజలు కాంగ్రెస్‌కు ఓటేస్తే ప్రసక్తే లేదని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే భస్మాసుర హస్తం. అధినాయకత్వానికి నెలనెలా ఢిల్లీ వెళ్లి కప్పం కడుతున్నారు. కొందరు మంత్రులు 14శాతం కమీషన్ వసూలు చేస్తున్నారు. రేయిన్ బో ఆస్పత్రిలో దోపిడీ సాగుతోంది. కార్పొరేట్ ఆస్పత్రులు దోపిడీ చేస్తున్నాయి. గతంలో బీర్ఎస్ పార్టీని గెలిపించారు అని కాంగ్రెస్ నేతలు కూడా తమను గెలిపిస్తారని అనుకుంటున్నారు" అని బండి సంజయ్ మండిపడ్డారు.

**కేసీఆర్ విశ్వాసఘాతకుడు..**

"గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఉంది. బీఆర్ఎస్ పార్టీ "న ఘర్ కా నా ఘాట్కా" అన్నట్టు తయారైంది. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా అత్యధిక స్థానాలు బీజేపీ గెలుస్తుంది. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ చనిపోతే కనీసం సంతాపం తెలియజేయని మూరు?డు కేసీఆర్. కేసీఆర్ అంటేనే విశ్వాసఘాతకుడు. బీఆర్ఎస్‌లో కుటుంబానికి మినహా మిగతా వారికి ఎం దుకు పదవులు ఇవ్వడం లేదు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు కూడా కేసీ ఆర్ బయటకు రాకపోతే ఎలా. ఎన్నికలు వచ్చిన వెంటనే ఆయన బయటకు వస్తే ప్రజలు ఓటేస్తారా..? బీఆర్ఎస్ పార్టీ ఇక అధికారంలోకి రాదు.. ప్రజలు ఓటేయరు. రాష్ట్ర ప్రభుత్వం ఏ పథకానికి, ఏ గ్రామానికి ఎన్ని నిధులు ఇచ్చారో చెబుతారా..? కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులపై చర్చ కు, లెక్కలు ఇచ్చేందుకు మేం సిద్ధం. ఇదే అంశంపై స్థానిక సంస్థల ఎన్నిక లకు వెళ్లేందుకు రేవంత్ ప్రభుత్వం సిద్ధమా.? దేశంలో చక్రం తిప్పుతా అన్నాడు కేసీఆర్.. ఏం చేసిండు.? కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ ఔట్ డేటెడ్ పార్టీ. కేసీఆర్ బీఆర్ఎస్‌లో ఏమైనా ఎక్స్ట్రా ప్లేయరా.? కాంగ్రెస్ పార్టీ హామీ లను నెరవేర్చకపోతే ఆయా రాష్ట్రాల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పినట్లే.. తెలం గాణలో కూడా గుణపాఠం చెబుతారు" అని బండి సంజయ్ హెచ్చరించారు.

## సింగరేణి అనేది తెలంగాణకు తలమానికం

హైదరాబాద్ జనవరి 05(ప్రజాక్షేత్రం):

సింగరేణి అనేది తెలంగాణకు తలమానికమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. సింగరేణిని ప్రపంచస్థాయి సంస్థగా మారుస్తామన్నారు. డబ్బు కారణంగా సివిల్స్ అభ్యర్థులు మధ్యలో ఆగిపోకూడదని చెప్పారు. అభ్యర్థులను ప్రోత్సహించడం ప్రభుత్వ బాధ్యత అని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

**బీబీనగర్ సాంఘిక సంక్షేమ హాస్టల్‌ను తనిఖీ చేసిన మల్లు భట్టి విక్రమార్క**

**యాదాద్రి :** విద్యార్థుల భవిష్యత్తు తెలంగాణ భవిష్యత్తు అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. బీబీనగర్ పట్టణంలోని మహాత్మ గాంధీ జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులతో కలిసి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ... పిల్లలు మానసికంగా, శారీరకంగా ఎదగాలంటే పోషక వి లువలతో ఉన్న ఆహారం అందించాలని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బా గా లేకున్నా పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకొని 40 శాతం డైట్ కాస్మో టిక్ చార్జీలు పెంచామని గుర్తుచేశారు. పాలనలో భాగస్వామ్యమైన అంద రూ నెలకోసారైనా హాస్టల్స్ సందర్శించాలని చెప్పారు. ఇక్కడ పిల్లలు సం తోషంగా ఉన్నారని తృప్తితో వెళ్తున్నానని మల్లు భట్టి విక్రమార్క అన్నారు.

## రైతులు తిరగబడతారని కాంగ్రెస్‌కు భయం పట్టుకుంది

మెదటిపేజీ తరువాయి

ఖండించారు. రైతు భరోసా పేరిట కాంగ్రెస్ చేసిన మోసం పై వరంగల్ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కలిసి రిప్రజెంటేషన్ ఇచ్చే ప్రయత్నం చేస్తే అడ్డుకోవడం దుర్మార్గం అన్నారు. ఎకరాకు రూ.7,500 ఇస్తామని చెప్పి మాట తప్పిన మీ తీరును చూసి యావత్ తెలంగాణ రైతాంగం చీదరించుకుంటున్నదన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేసేదాకా మిమ్మల్ని ఎండగడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ఎక్కడిక్కడ నిలదీస్తూనే ఉంటామని హెచ్చరించారు. రైతు భరోసా పేరుతో ఎకరాలకు 15 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు 12 వేలు ఇస్తామని ప్రకటించి రైతులకు ద్రోహం చేసిందని ధ్వజమెత్తారు. పరిపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు.

## ఎనిమిది కులాల పేర్లలో మార్పులు..!!

- కులసంఘాల విజ్ఞప్తి మేరకు బీసీ కమిషన్ నోటిఫికేషన్
- ఈ నెల 18 వరకు అభ్యంతరాలు తెలిపేందుకు గడువు
- తమ క్యాస్ట్ పేర్లను తిట్లకు ఉపయోగిస్తున్నారని ఆయా కులాల వారి ఆవేదన



**హైదరాబాద్,జనవరి 05(ప్రజాక్షేత్రం) :**

సమాజంలో చులకనభావంతో చూస్తూ, తిట్లకు ఉపయోగిస్తున్న తమ కులాల పేర్లను మార్చాలంటూ వచ్చిన అభ్యర్థనలను బీసీ కమిషన్ పరిగణనలోకి తీసుకున్నది.జిల్లాల్లో బీసీ కమిషన్చేపట్టిన పబ్లిక్ హియరింగ్కు పెద్ద సంఖ్యలో వినతులు వచ్చాయి. వీటిలో ప్రధానంగా దొమ్మర, పిచ్చకుంట్ల, తమ్మలి, బుడబుక్కల, కుమ్మర, చాకలి, చిప్పోలు, వీరముష్టి కులాలు ఉన్నాయి.ఈ పేర్లకు ప్రత్యామ్నాయంగా వేరే పేర్లను కూడా ఆయా కులసంఘాల ప్రతినిధులు సూచించడంతో కులాల పేర్లను మారుస్తూ శనివారం బీసీ కమిషన్ నోటిఫికేషన్ జారీ చేసింది. మార్చిన పేర్లపై ఏమైనా అభ్యంతరాలుంటే శనివారం నుంచి ఈ నెల 18 వరకు ఖైరతాబాద్లోని బీసీ కమిషన్ ఆఫీస్లో సంప్రదించాలని బీసీ కమిషన్ మెంబర్ సెక్రటరీ, బీసీ వెల్ఫేర్ కమిషనర్ బాలమాయ దేవి నోటిఫికేషన్లో పేర్కొన్నారు.

## సిఎంఆర్ కాలేజీ కేసులో ఇద్దరు అరెస్ట్



**మేడ్చల్,జనవరి 05(ప్రజాక్షేత్రం):**

మెడ్చల్లోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కాలేజీ కేసులో పోలీసులు ఇద్దరిని అరెస్ట్ చేశారు. బీహార్కు చెందిన నంద కిశోర్, గోవింద్ కుమార్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.సీఎంఆర్ కాలేజీ చైర్మన్ చామకూర గోపాల్రెడ్డిపై కేసు నమోదు చేశారు. అమ్మాయిల హాస్టల్లోని బాత్రూమ్లలో తొంగిచూసినట్లు గుర్తించారు. దురుద్దేశపూర్వకంగా అమ్మాయిల బాత్రూమ్లలో కిశోర్, గోవింద్ ఈ నీచ పనికి పాల్పడ్డారు. ఈ క్రమంలో కిశోర్, గోవింద్తోపాటు ఐదుగురిపై పోలీసులు కేసు నమోదు చేశారు.మరోవైపు కాలేజీ డైరెక్టర్ మాదిరెడ్డి జంగారెడ్డి,ప్రిన్సిపల్ అనంతనారాయణ,వార్డెన్ ప్రీతిరెడ్డి, క్యాంపస్ వార్డెన్ ధనలక్ష్మిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. విద్యార్థినులను ఉద్దేశించి కిశోర్,గోవింద్ అసభ్యకర వ్యాఖ్యలు చేశారు. ఈ క్రమంలో విద్యార్థినుల ఫిర్యాదు చేసినా యాజమాన్యం పట్టించుకోకుండా వదిలిపెట్టింది.దీంతో విద్యార్థినుల ఆందోళనలను పట్టించుకోనందుకు వారిపై కేసులు నమోదు చేశారు. విద్యార్థినుల వ్యక్తిగత ప్రతిష్టకు భంగం కలిగించినందుకు యాజమాన్యంపై కేసులు పెట్టారు.కాగా ఈనెల 2వ తేదీన హాస్టల్ బాత్రూమ్లలో సీక్రెట్ కెమెరాలు అమర్చినట్లు ఆరోపణలతో విద్యార్థినులు ఆందోళనకు దిగారు.తాము స్నానం చేస్తుండగా వీడియోలు రికార్డ్ చేస్తున్నారంటూ సంచలన ఆరోపణలు చేశారు.తమ ప్రైవసీపై దాడి జరిగిందని ఆరోపిస్తూ.. నిందితులను కఠినంగా శిక్షించాలని విద్యార్థినులు డిమాండ్ చేశారు.ఈ ఘటనకు కారకులను కఠినంగా శిక్షించాలని వారు తెలిపారు. విద్యార్థినులు ఆందోళన నేపథ్యంలో కాలేజ్ హాస్టల్ ఘటనలో వార్డెన్ ప్రీతి రెడ్డిని యాజమాన్యం సస్పెండ్ చేసింది.

## లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కళా మండలి రథయాత్రను విజయవంతం చేద్దాం

- సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డప్పు స్వామి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి



**జోగులాంబ గద్వాల,జనవరి 05(ప్రజాక్షేత్రం):**

ఆదివారం గద్వాల పట్టణంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు లక్ష డప్పులు వెయ్యిగొంతులు రథయాత్ర విజయవంతంకై ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి సభాధ్యక్షత జిల్లా కళామండలి అధ్యక్షుడు నీలహళ్లి చరణ్ మాదిగ అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎన్.డప్పు స్వామి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి డప్పు స్వామి హాజరయ్యారు.సమావేశంలో ఎన్ డప్పు స్వామి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇన్చార్జి మాట్లాడుతూ.... జోగులాంబ గద్వాల జిల్లాలో మూడు రోజులపాటు జరగబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళామండలి రథయాత్రను ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి,ఎంఎస్ఎఫ్ అను బంధ సంఘాల నాయకుల సహకారంతో లక్ష డప్పులు వెయ్యి గొంతుల కళా మండలి రథయాత్రను భారీ ఎత్తున విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ పోగుల రాజేష్ మాదిగ,ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అశోక్ మాదిగ,కళామండలి గౌరవ జిల్లా అధ్యక్షులు వెంకటన్న,జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు ఐజ ఆంజ నేయు లు,జయరాజ్ మాదిగ,గట్టు మండలం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షు దుబలిగెర ఏసన్న మాదిగ,గద్వాల కళా మండలి అధ్యక్షులు షూటింగ్ ఆంజనే యులు,జిల్లా కళామండలి ప్రచార కార్యదర్శి చింతరేవుల రాముడు, ఎమ్మా ర్పీఎస్ అభిమానుడు బలిగేర పూజారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దేముల్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా హెచ్.ఉమాశంకర్ మాదిగ

- ఫిబ్రవరి 7న లక్ష డప్పులు, వెయ్యి గొంతుల ప్రదర్శనను విజయవంతం చేద్దాం.. జిల్లా అధ్యక్షుడు మల్లికార్జున్ వెల్లడి



**పెద్దేముల్ జనవరి 5(ప్రజాక్షేత్రం):**

పెద్దేముల్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా హెచ్. ఉమాశంకర్ మాదిగ ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం పెద్దేముల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ కమిటీ ఏర్పాటు కోసం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మండల ఇంచార్జి స్వామిదాస్ మాదిగ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. కాగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కొడిగంటి మల్లికార్జున్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ మాట్లాడుతూ... ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధనతోనే మాదిగల అభివృద్ధి సాధ్యమని,మాదిగలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చేలా ఉద్యమాలు చేస్తూ అన్ని వర్గాల్లో చైతన్యాన్ని నింపిన ఏకైక నాయకుడు మందకృష్ణమాదిగ అని అన్నారు.వర్గీకరణ సంబంధించిన కార్యాచరణ సత్వరమే ప్రభుత్వం చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో వర్గీకరణను అడ్డుకునే కుట్రదారుల కుట్రను తిప్పి కొట్టడానికి ఫిబ్రవరి 7న హైదారాబాద్ లో నిర్వహించే లక్ష డప్పులు వెయ్యి గొంతులు మహా ప్రదర్శనను విజవంతం చేయాలని జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ పై అనుకూలమైన తీర్పును స్వాగతించి మొట్ట మొదటి సారి తెలంగాణ రాష్ట్రంలోనే అమలు చేస్తామని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఏక సభ్య కమిషన్ నియమించింది. కావున కమిషన్ వెంటనే తమ నివేదికను ప్రభుత్వానికి అందజేసి, ఎస్సిలోని 58 ఉప కులాలకు జనాభా ప్రాతిపదికన సమన్యాయం చేయాలని.. రాష్ట్రంలో ఉద్యోగ నియామకాలు జరగక ముందే వర్గీకరణ అమలు చేయాలని మల్లికార్జున్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు.. ఎమ్మార్పీఎస్ పెద్దేముల్ మండల అధ్యక్షుడుగా హెచ్. ఉమాశంకర్ మాదిగ,ఉప అధ్యక్షుడిగా, గుడిసె గోపాల్,ప్రధాన కార్యదర్శిగా హెచ్. రవీందర్, కార్యదర్శి డబ్బుల నర్సింలు, మామిడి అశోక్, అధికార ప్రతినిధి నగారం జగదీష్, సలహాదారుడగా పిల్లి రాములు,కార్యవర్గ సభ్యులుగా, పిరంగల్ల రాజు , కవి రాజు , ప్రేమ్ కుమార్, పట్నం రాకేష్ లను నియమించారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ స్వామి దాస్, జిల్లా కార్యదర్శి హరిసుదన్ మాదిగ, ప్రేమ్ కుమార్, మహేష్ మాదిగ, బాలు మాదిగ, రవీందర్, ప్రణయ్ మాదిగ, ప్రవీణ్ మాదిగ,అనిల్ మాదిగ, రత్నప్ప, ఏళ్ళప్ప మాదిగ, అశోక్ మాదిగ,విష్ణు మాదిగ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో మోసం

- రైతు భరోసా కింద రూ.15 వేలు అని 12 వేలకు కుదింపు.
- బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎస్.డీ గాయజ్..వెల్లడి

**వికారాబాద్ జనవరి5 (ప్రజాక్షేత్రం):**



కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిన రైతులకు రైతుబంధు అందించని దుస్థితిలో కాంగ్రెస్ ఉన్నదని బిఆర్ఎస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు గాయజ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ మాయ మాటలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టే దిశగా వెళుతుంది తప్ప ప్రజలకు మేలు చేసే పనులు చేయడం లేదన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రైతులకు రైతుబంధు ఎకరాకు రూ.15000 ఇస్తామని చెప్పి, సంవత్సరం గడిచిన రైతు బంధు ఇవ్వలేదని,రైతులు పంట సాయం కోసం ఎదురుచూసి నిరాశే మిగిలిందన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీ ప్రకారం రైతు బంధు రూ.15000 ఇవ్వాలని, రూ.12000 ఇస్తామని ప్రభుత్వం ప్రకటించడం సరైనది కాదన్నారు.రైతు బందుకు కాంగ్రెస్ ఒక సంవత్సరం ఏగ్గొట్టిందని దానిని కలిపి రైతుల ఖాతాలో జమ చేయాలని బిఆర్ యస్ పక్షాన డిమాండ్ చేశారు.6 గ్యారంటీ లు ప్రభుత్వం నెరవేరుస్తామని చెప్తున్న 6 గ్యారంటీ లో కాంగ్రెస్ చేసేది 6 గ్యారంటీ లో ఉన్న సబ్ గ్యారంటీ లు మాత్రమే నెరవేర్చి అన్ని చేశామని చెప్పడం విడ్డూరమన్నారు.మిగిలిన రైతులకు కావల్సిన రు.2 లక్షల రుణమాఫీ ఇంక తేల్చకుందనే ప్రభుత్వం ఉందని మండిపడ్డారు.లిదానితో పాటు వృద్దులకు,వికలాంగులకు, వితంతువులకు డిసెంబర్ నెలలో ఇవ్వాల్సిన పెన్షన్ లు ఇవ్వకుండా జనవరిలో ఇచ్చి ఎగగొట్టిందని తెలిపారు.కాంగ్రెస్ రైతుల పక్షపాతి అంటూనే రైతులను,ప్రజలను మోసం చేయడం జరుగుతుందని వివరించారు.

## జైకేసారం గ్రామంలో స్థానిక సమస్యలు పరిష్కరించాలని సిపిఎం

- జైకేసారం గ్రామ శాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల రిలే నిరాహార దీక్షలు ప్రారంభించి మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

**చౌటుప్పల్ జనవరి 05(ప్రజా క్షేత్రం)**




ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ మాట్లాడుతూ స్థానిక సంస్థలకు నిధులు కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని అన్నారు.గ్రామ పంచాయతీలో నిధులు లేక గ్రామాల అభివృద్ధి కుంటుపడ్డదని అన్నారు గ్రామాలు సమస్యలు నిలయాలుగా మారాయని అన్నారు సిపిఎం బృందం గ్రామాల సర్వేలో అనేక సమస్యలు వెలికి తీశామని అన్నారు ఈ సర్వేలో వచ్చిన సమస్యలను పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో దీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు స్పందించి జై కేసారం గ్రామ సమస్యలను పరిష్కరించాలని అన్నారు ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు గ్రామీణ స్థాయిలో కూడా ప్రభుత్వ విద్యా వైద్యానికి ప్రాతినిధ్యం ఇవ్వాలని అన్నారు. రిలే నిరాహార దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, గంగాదేవి సైదులు,రాగిరు కిష్టయ్య, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ,గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, చీరక అలివేలు పార్టీ గ్రామ కార్యదర్శి పొట్ట శ్రీనివాస్, నాయకులు బోదాస్ వెంకటేష్, పల్లె శివకుమార్,మాడగొని మారయ్య, ఎడ్ల నరసింహ, కొండే శ్రీశైలం, ఆదిముల నందీశ్వర్, రాగిరి యాదయ్య, పాలమకుల రాకేష్, రుద్రగోని మధు, అన్నం రాముడు తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ తాహసిల్దార్(డిటి)ను నియమించేది ఎప్పుడూ..!

- నాలుగు నెలలు గడుస్తున్నా మండలానికి డిటీ కరువు.
- డిమాండ్ చేస్తున్న మండల ప్రజలు

**పెద్దేముల్ జనవరి 5(ప్రజాక్షేత్రం):**




పెద్దేముల్ మండల తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసిల్దార్ ను ఎప్పుడు నియమిస్తారో నని మండల ప్రజలు ఆతృతతో ఎదురుచూస్తున్నారు. గత నాలుగు నెలల క్రితం పెద్దేముల్ మండల డిప్యూటీ తాహసిల్దారుగా విధులు నిర్వర్తించిన మహేష్ కుమార్.. కోట్ పల్లి మండలానికి బదిలీపై వెళ్లారు. అప్పటినుండి ఇప్పటి వరకు సుమారు నాలుగు నెలలు గడుస్తున్న నూతన డిటీని నియమించలేరు. దీంతో చిన్న సమస్య ఉన్న తహసిల్దార్ ని సంప్రదించాల్సి వస్తుందని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కులము, ఆదాయము, నివాస ధ్రువీకరణ సర్టిఫికెట్లతో పాటు వ్యవసాయ భూములకు సంబంధించిన పలు సమస్యలు పెండింగ్లో పడుతున్నాయని మండల ప్రజలు వాపోతున్నరు. ప్రభుత్వం స్పందించి నూతన డీటీని నియమించి తమ సమస్యలకు పరిష్కారం చూపాలని పలువురు కోరుతున్నారు.

## మానెమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన నాగేందర్ గౌడ్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి5 (ప్రజాక్షేత్రం):**

నవాబుపేట్ మండలం అత్తాపూర్ గ్రామం నల్లోల పెద్ద మణెమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగేందర్ గౌడ్.. మన్నెమ్మ కుటుంబానికి చేరుకొని ఓదార్చడం జరిగింది. ఈ క్రమంలో వారి కుటుంబ సభ్యులకు చిరు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. గ్రామస్తులు నగేష్, విజేందర్, నల్లల్ల యాదగిరి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## తోటి స్నేహితునికి ఆర్థిక సాయం చేసిన స్నేహితులు




**నాంపల్లి జనవరి 05(ప్రజాక్షేత్రం)**

నాంపల్లి మండలం పసునూరు గ్రామంలో ఎస్ఎస్సి బ్యాచ్ (2010-11) స్నేహితులంతా కలిసి తోటి స్నేహితునికి అబ్బన బోయిన దశరథకు ఆర్థిక సాయంతో 60,000 రూపాయలతో పిండి కారం గిర్ని పెట్టించారు. అందులో భాగంగా షాప్ ను నాంపల్లి ఎస్సై శోభన్ బాబు చేతుల మీదుగా ఓపెన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ వెంకట్, బి శ్రీశైలం, పి వెంకన్న, జె నరేష్, గిరి, చరణ్, యాదగిరి, సత్యనారాయణ, సంజీవరాత, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురై కామినేని హాస్పిటల్ పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**మర్రిగూడ జనవరి 05(ప్రజాక్షేత్రం)**



మర్రిగూడ మండలంలోని ఎర్రగండ్ల పల్లికి చెందిన బి.ఆర్.ఎస్. యువజన నాయకుడు సంతోష్ యాదవ్ గారి తండ్రి లక్ష్మయ్య గారు నిన్న రాత్రి రోడ్డు ప్రమాదానికి గురై కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమాచారం తెలుసుకొని ఈరోజు ఉదయం ఆసుపత్రిలో ఆయన్ని పరామర్శించి ధైర్యం చెప్పిన మునుగోడు ముద్దుబిడ్డ, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆసుపత్రి యాజమాన్యం వారితో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని కోరినారు... అదేవిధంగా కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.వారి వెంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ జగన్ గారు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
సోమవారం 06 జనవరి 2025

# పరిశ్రమలలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**- పరిశ్రమలు వెదజల్లే కాలుష్యం నుండి ప్రజలను కాపాడాలి.**
**- సిపిఎం మండల కార్యదర్శి కే రాజయ్య డిమాండ్.**

కొండాపూర్ జనవరి 05(ప్రజాక్షేత్రం):

సిపిఎం పార్టీ రాష్ట్ర నాల్గవ మహాసభల జయప్రదానికి ప్రజలు విరివిగా విరాళాలు ఇవ్వాలని సిపిఎం మండల కార్యదర్శి కే రాజయ్య ఆదివారం పిలుపునిచ్చారు. కొండాపూర్ మండలం లోని తేర్పోల్ గ్రామంలో మహాసభల జయప్రదానికి ఇల్లు, ఇల్లు తిరిగి విరాళాలు సేకరించడం జరిగింది. ఈ సందర్భంగా కే రాజయ్య మాట్లాడుతూ... కొండాపూర్ మండలంలో అనేక పరిశ్రమలు ఏర్పాటు చేసినప్పటికీ మండల ప్రజానీకానికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పరిశ్రమల యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని, స్థానికులకు వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా ఇతర రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకువచ్చి కనీస సౌకర్యాలు అయినటువంటి ఈఎస్ఐ, పిఎఫ్, బోనస్ లాంటివి కల్పించకుండా వెట్టి చాకిరి చేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమలు వెదజల్లే కాలుష్య జలాల వలన చెరువులు కుంటలు చెడిపోయి పంటలు పండకుండా రైతాంగానికి నష్టం కలిగిస్తున్న పరిశ్రమలపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్థానికులకు ఉద్యోగాలు కల్పించకుండా, కార్మిక హక్కులను కాలరాస్తున్న యాజమాన్యంపై రాబోయే రోజుల్లో ఉద్యమిస్తామని



అన్నారు. ఈ కార్యక్రమంలో వాడు నెంబర్ బి నరసింహారెడ్డి మండల కమిటీ సభ్యులు బాబురావు సిపిఎం నాయకులు పాండు, పి శ్రీకాంత్, పి నర్సింలు,కే మధు గౌడ్, బి శ్రీకాంత్ సుదర్శన్,అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఓసి చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి



వలిగొండ జనవరి 5 (ప్రజాక్షేత్రం):

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ధనమ్మ అనారోగ్యంగా బారినపడి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది వైద్యం ఖర్చులు నిమిత్తం బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో 5.00000 ఎల్ఓసి చెక్కును ఆదివారం రోజున ధనమ్మ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఎమ్మెల్యే అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా ఆరూరి శివాలయం పనులు



వలిగొండ జనవరి 5 (ప్రజాక్షేత్రం):

వలిగొండ మండలంలోని అరూరి శివాలయం పనులు శరవేగంగా జరుగుతుండడం పట్ల అరూరు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు ఆదివారం గర్భగుడి గుమ్మం నిలపడం జరిగింది. ఈ కార్యక్రమములో మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టేడి జనార్దన్ రెడ్డి మండల ఓబీసీ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి మచ్చగిరి గుట్ట ధర్మకర్త బండి రవికుమార్ ఇతరులు పాల్గొన్నారు.

## క్రికెట్ అకాడమీలో మొదటి బ్యాచ్‌ను ప్రారంభించిన ఎ సి పి రవికుమార్



బెల్లంపల్లి జనవరి 05(ప్రజాక్షేత్రం):

బెల్లంపల్లిలో ఇటీవల నూతనంగా ఏర్పాటు చేసిన మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీ లో మొదటి బ్యాచ్ శిక్షణను బెల్లంపల్లి ఎ సి పి రవికుమార్ ఆదివారం రోజు ప్రారంభించారు. ఈ బ్యాచ్ లో 15 మంది శిక్షణ పొందడానికి చేరారు. ఈ సందర్భంగా ఎ సి పి రవికుమార్ మాట్లాడుతూ క్రికెట్ అకాడమీ వల్ల క్రీడాకారులు మరింత రాణించాడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. మొదటి బ్యాచ్ ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. మున్సిపల్ చైర్మన్ పర్సన్ శ్వేత మాట్లాడుతూ క్రికెట్ అకాడమికీ తగిన సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు నాతరి స్వామి, శ్రీధర్, లయన్స్ క్లబ్ సభ్యులు రాజమల్లు, అకాడమీ కోఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్లు, ఒకేషనల్ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రాజేష్, అకాడమీ సభ్యులు పైడిమల్ల నర్సింగ్, రాజేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు,

## గుండెపోటుతో యువకుడు మృతి

శంకర్ పల్లి జనవరి 05(ప్రజాక్షేత్రం):



గుండెపోటుతో యువకుడు మృతి చెందిన ఘటన శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలో జరిగింది. సింగాపురం వార్డుకు చెందిన రుద్రారం వెంకట్ కు (27) ఆదివారం మధ్యాహ్నం ఆకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. వెంటనే కుటుంబసభ్యులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు. యువకుడి మృతితో కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. అందరితో కలివిడిగా ఉండే వెంకట్ మృతి చెందడంతో వార్డు ప్రజలు, స్నేహితులు విచారం వ్యక్తం చేశారు. మృతుడికి భార్య, రెండు సంవత్సరాల కూతురు ఉంది.

## ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి 25000 ఆర్థిక సహాయం అందజేత

వలిగొండ జనవరి 5 (ప్రజాక్షేత్రం):



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో గోపరాజు పల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నీలం లలిత భర్త నీలం బాబురావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు వారి కుటుంబానికి అండగా నిలబడి బోనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి 25వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వలిగొండ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి పట్టణ అధ్యక్షులు కంకాల కిష్టయ్య కాసుల వెంకన్న సంజీ వరెడ్డి అరూరి నరసింహ సామరాంరెడ్డి కొండూరు భాస్కర్ గోపరాజుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు సలిగంజి బిక్షపతి పాలకొల్లు మల్లేశం పులగుర్ల లింగారెడ్డి చిల్లర స్వామి సిపిఎం నాయకులు గాజుల ఆంజనేయులు వెం కటేష్ బాధిత కుటుంబ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు

## స్నేహానికన్నా మిన్న లోకాన లేదురా

**- 20 సంవత్సరాల తర్వాత తిరిగి కలిసిన విద్యార్థులు**





కొండాపూర్ జనవరి 05(ప్రజాక్షేత్రం):

మండల పరిధిలోని తెర్పోల్ గ్రామంలో పూర్వ విద్యార్థుల మిత్రబృందం స్నేహితుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ వేడుకకు హరిదాస్పూర్, తెర్పోల్, ఎదురుగుడెం గ్రామాల్లో చదివిన విద్యార్థులు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు సన్మానించి ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. స్నేహానికన్న మిన్న లోకాన ఏది లేదురా అని రాసిన పాటని గుర్తుతెచ్చుకున్నారు. తెర్పోల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి బ్యాచ్ 2005-2006 విద్యార్థుల మిత్రుల బృందం ఫ్రెండ్షిప్ డే ను పురస్కరించుకొని స్నేహితుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసి తన చిన్ననాటి మిత్రులతో కలిసి చిన్ననాటి ఆటపాటలైన గిల్లిదండ పిల్లి దూకుడు బొంగురాలు దింపడం గోటిలాట, చక్రము తింపడం. సిగరెట్ బుర్రలాట ఆనాటి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఆప్యాయంగా ఒకరినొకరు పలకరించుకొని అందరు కలిసి ఒకే చోట భోజనం చేస్తూ గతం గుర్తు తెచ్చుకున్నారు.

## పక్షవాతంతో ఇబ్బందులు పడుతున్న మహిళకి సహకారం అందించిన కాంగ్రెస్ నాయకులు



సారపాక,జనవరి 05,(ప్రజాక్షేత్రం ):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపాడు మండల పరిధిలోని సారపాక బసప్ప క్యాంపులో ఎన్నో సంవత్సరాలుగా నివసిస్తున్న ఎస్.కె బేగంకు పక్షవాతం రావడంతో ఒక సంవత్సరం వరకు మంచానికే పరిమితం అయింది.ఇటీవల కాలంలో కొంచెం వైద్యానికి అటు ఇటు స్పందిస్తూ తిరిగే పరిస్థితి ఏర్పడింది.కానీ కుటుంబ పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది.దాతలు ఎవరైనా స్పందించి సహకారం అందజేస్తే వారు జీవించే పరిస్థితి ఆ కుటుంబానికి ఏర్పడింది. వైద్యం చేయించుకోవాలన్నా చేతిలో చిల్లి గవ్వలేకపోవడంతో ఇంటికి పరిమితైన పరిస్థితి. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు ఇంగువ రమేష్ ,గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ ,నాగిరెడ్డి, ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించి,25 కేజీలు బియ్యము,నిత్యవసర వస్తువులు ఆమెకు అందజేసి కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## ప్రజా నాయకుడు కేటీఆర్



వనపర్తి జనవరి 05(ప్రజాక్షేత్రం):

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అమలు కాని హామీలపై గట్టిగా నిలదీస్తున్న కేటీఆర్ ప్రజా నాయకుడని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రావుల చంద్రశేఖర రెడ్డి, ఆల వెంకటేశ్వర రెడ్డిలు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ లోని బిఆర్ఎస్ కార్యాలయంలో కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కేటీఆర్ నేతృత్వంలో రాబోయే రోజుల్లో ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాను మరింత అభివృద్ధి చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అరాచక అవినీతి నిర్బంధ పాలనను ఎప్పటికప్పుడు నిలదీస్తూ ప్రజల పక్షాన పోరాడుతూ అదే సమయంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు నూతన ఉత్తేజాన్ని ఆత్మస్థైర్యాన్ని కలిగిస్తూ పార్టీని కొత్త పుంతలు తొక్కిస్తున్న కేటీఆర్ నాయకత్వం స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

## ఘనంగా భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి జాతర

**- చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ పామెన భీమ్ భరత్**
**- చిలుకూరు క్రైస్తవ ప్రజలకు నూతన శుభాకాంక్షలు తెలిపిన భీమ్ భారత్**







మొయినాబాద్, జనవరి 05(ప్రజాక్షేత్రం):

మొయినాబాద్ మండలం నాగి రెడ్డి గూడ గ్రామంలో భ్రమరాంబికా మల్లికార్జున స్వామి వారి జాతర కళ్యాణ మహోత్సవం లో చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జ్ భీమ్ భరత్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. చిలుకూరు చర్చ్ ప్రార్థనా లో పాల్గొని క్రైస్తవ సోదరులకు, గ్రామ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శ్రీరామ్ నగర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఎం ప్రభాకర్ వారి నాన్న ఎల్లయ్య ఈరోజు మరణించగా వారి పార్థివ దేహానికి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ పార్లమెంట్ సభ్యులు ఎం అంజన్ కుమార్ యాదవ్ , రాష్ట్ర అధికార ప్రతినిధి గౌరి సతీష్ , మొయినాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణయ్యా , సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి , ఎంపీటీసీ రాజు ,బాకారాం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి , దామర్లపల్లి మాజీ సర్పంచ్ బార్ల యాదయ్య , కొమరబండ సుభాష్ , చిలుకూరు రాజు , వెంకట్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ గణేష్ నాగి రెడ్డి గూడ యాదవ సంగం సభ్యులు , అధ్యక్షులు , సంజీవ , సంజీవ రెడ్డి , చిలుకూరు గ్రామ సీనియర్ నాయకులు, తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# భూమిలేని నిరుపేదలకు 12వేల ఆర్థిక చేయుత

- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం చారిత్రాత్మకం : ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తి జనవరి 05 ప్రజాక్షేత్రం:**

అన్నదాతల అభ్యున్నతిని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టే పథకాలు రైతులకు అన్ని విధాలుగా లబ్ధిచేకురుస్తున్నాయని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం రైత భరోసాను 12 వేలకు పెంచిందన్నారు. గత ప్రభుత్వం కేవలం 10 వేలు రైతు బంధు ఇచ్చిందని అంతకంటే ఎక్కువగా రైతు భరోసా పథకం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి ఏడాది ఎకరానికి 12 వేల చొప్పున రైతులందరికీ పెట్టుబడి సాయం చెల్లించాలని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి షరతుల్లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ప్రతీ ఎకరానికి రైతు భరోసా చెల్లింపు జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చెల్లించినట్లుగా రాళ్ల రప్పలు, రోడ్లు రహదారులకు, రియల్? ఎస్టేట్? వెంచర్లకు రైతు భరోసా నిలిపివేయడంతో నిజమైన రైతన్నలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ నెల 20వ తేదీలోగా అనర్హులను గుర్తించి తొలగించే ప్రక్రియను ప్రత్యేక అధికారుల బృందం చేపడుతుందని తెలిపారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నాటికి 75 సంవత్సరాలు పూర్తి అవుతాయని ఈ రిపబ్లిక్ డే ఉత్సవాల ను పురస్కరించుకుని అదే రోజు నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయనున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. భూమిలేని వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమం చేపట్టిందనిదేశంలో ఎక్కడా లేని విధంగా నిరుపేద వ్యవసాయ కూలీ కుటుంబాలను ఆర్థికంగా అదుకునేందుకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి 12 వేలు నగదు ఆర్థిక సహాయం అందజేయున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఏరవుల గిడ్డంగులను ప్రారంబించిన బోదన్ ఏమ్మేల్యే సూదర్శన్‌రెడ్డి



**నిజామాబాద్ జనవరి 05(ప్రజాక్షేత్రం):**

నవిపేట్ మండలం బినోల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలోని నాళేశ్వర్,లింగాపూర్ గ్రామాల్లో నిర్మించిన 150 మేట్రిక్ టన్నుల ఎరువుల గిడ్డంగులను ఈ రోజు బోదన్ ఏమ్మేల్యే సుదర్శన్ రేడ్డి ప్రారంబించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సోసైటి ఆద్యక్షులు మగ్గరి హన్మండ్లు, ఉపాద్యక్షులు ఖాజా ఆశమెద్దిన్,పాలకవర్గ సభ్యులు విజయ్, ఆంజాగౌడ్, గంగాదర్, బాలు చందర్, రమణా రావు, నవిన్ రావు, ఊర్దు ఆకాడమి చైర్మన్ తహేర్ బిన్ హందన్, డిసియంఎస్ చైర్మన్ తార చంద్ నాయక్, గ్రంథాలయ చైర్మన్ రాజరేడ్డి, మార్కేట్ కమిటి ఉపాద్యక్షులు రాంచందర్, జిల్లా సహయ ఆదికారి శ్రీనివాస్, నవిపేట్ మండల ఆదికారులు సీఈవో రమేష్,రైతులు ఉన్నారు. ఈ సందర్బంగా సోసైటి ఆద్యక్షులు మగ్గరి హన్మండ్లు ఎమ్మేల్యే దృష్టికి తమ సంఘ పరిధిలో సాంకేతిక కారణాలతో నిలిచి పోయిన,రుణాలను,రేండు లక్షల పైన ఉన్నా లబ్ధిదారులకు వేంటనే రుణమాపి ఆయ్యేలా చూడాలని కోరడంతో సానుకులంగా స్పందంచి రుణ మాపి అయ్యేలా చస్తానాని హామీ ఇవ్వడం జరిగిందని,ఆనంతరం రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులను ఏమ్మేల్యే కోరడం జరిగిందన్నారు.

# సామాన్యుల గొంతుకగా డిజిటల్ మీడియా

- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు



**హైదరాబాద్, జనవరి 05(ప్రజాక్షేత్రం):**

డిజిటల్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ప్రజా ప్రభుత్వం - ప్రజాస్వామ్యం - డిజిటల్ మీడియా పాత్ర అంశం పై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిం చడం జరిగింది. సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, కేంద్ర సమాచార శాఖ మాజీ కమిషనర్ మాడభూషి శ్రీధర్, ఓయూ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, తెలంగాణ సోషల్ మీడియా ఫోరమ్ కన్వీనర్ దేశాయి కరుణాకర్ రెడ్డి, నిజాం కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్ తో పాటు సీనియర్ జర్నలిస్టులు, ప్రజా విద్యార్థి సంఘాల ప్రతినిధులు పాల్గొని ప్రసం గించారు. డిజిటల్ మీడియా సామాన్యుల గొంతుకగా పనిచేయాలని తెలిపారు.

# నవపేట్ ఏస్ ఐ అరుణ్ కుమార్ గౌడ్‌కి ఎందుకు అంత అహంకారం?

- చట్టం ఎవరికి చుట్టం కాదు
- న్యాయం కోసం పోలీస్ స్టేషన్ కు వెళ్లిన మహిళ పట్ల దుర్భాషలాడిన ఎస్ ఐ పైన చర్యలు తీసుకోవాలలి
- ఎవరి అండ చూసుకొని బెదిరింపులు
- ఫ్రెండ్లీ పోలీస్ అంటే రక్షణ కోసం వచ్చిన బాధితులను ఇష్టమొచ్చినట్లు వ్యవహరించడమా?
- అఖిల భారత రైతు కూలీ సంఘం (ఎఐకెఎమ్ఎస్) జిల్లా అధ్యక్షులు వై మహేందర్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ ఆధ్వర్యంలో డి.ఎస్.పి కి ఫిర్యాదు చేసిన బాధిత మహిళ




**నవాబ్ పేట, జనవరి05 (ప్రజాక్షేత్రం):**

నవాబ్ పేట మండల్ మాదారం గ్రామానికి చెందిన ఒక మహిళ కొనుక్కున్న భూమిని అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా తమకు అమ్మలంటూ ఒత్తిడి చేస్తూ అమ్మకుంటే మీ అంతు చూస్తామని బెదిరిస్తూ అనేక రకాలుగా ఇబ్బంది పెడుతున్నారు ఆమె కొనుక్కున్న భూమిలో బోర్ ఉండడం చేత దానికి కూడా అదనంగా డబ్బులు కట్టించి ఒప్పంద కాగితాలు రాసుకోవడం జరిగింది. అయినా కానీ భూమి మీకు అమ్మ లేదు అంటూ కొంతమంది వ్యక్తులు ఆమెను బెదిరించి భూమిలో బోరు ఎత్తుకుపోయారు ఆ మహిళ యొక్క తల్లిని పొలంలో పనులు చేస్తుండగా కొట్టిన సందర్భంలో పోలీస్ స్టేషన్లో కంప్లైంట్ ఇవ్వగా కంప్లైంట్ పైన చర్య తీసుకోకుండా ఆ మహిళతో నీకు కబ్జా ఎవడు ఇచ్చిండు వాని తీసుకురా లేకుంటే నీ అంతూ చూస్తాను అని బెదిరించి పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుకోవడం జరిగింది. ఇట్టి విషయం పై ఎస్సై తన బాధ వినట్లేదని సీఐ నీ కలిసి చెప్పడం జరిగింది సిఐ వద్ద పిలిచి మాట్లాడుతున్న సందర్భంలో మహిళను సతాయిస్తున్న వ్యక్తులు మళ్లీ పొలంలో టాక్టర్ వేసి ప్రయత్నం చేయగా ఇట్టి విషయంపై తిరిగి మళ్లీ ఎస్ఐకి కాంప్లిట్ ఇవ్వగా మీరే తెలివి ఉన్నోళ్లు అనుకుంటున్నారా పై అధికారుల దగ్గరికి పోయేటంత బలుపు ఉందా మీకు ఏమనుకుంటున్నారు అని తిట్టడం ఏమాత్రం సరికాదు. ఇట్టి విషయంలో నేడు ఐదవ తారీకు రావాలని చెప్పగా తనకు న్యాయం చేస్తారు ఎస్ఐ అనే ఉద్దేశం తో వెళ్లిన మహిళకు చేసేది ఏం లేదు నీ దిక్కున చోట చెప్పుకపో ఎక్కువ కథలు పడితే కేసు పెట్టి లోపల వేస్తా ఏమనుకుంటున్నావో అని బెదిరిస్తూ రియల్ వ్యాపారులకు పొలిటికల్ పలుకుబడి ఉన్న వ్యక్తులకు మద్దతునిస్తూ మహిళను కించపరిచేలా మాట్లాడుతూ అసభ్యకరంగా దుర్భాషలాడుతూ మాట్లాడిన ఎస్సై పైన చర్య తీసుకోవాలని డి.ఎస్.పి కి ఫిర్యాదు చేయడం జరిగింది.

**ఇలాంటి పోలీస్ అధికారులు ఉంటే ఎంత ఊడితే ఎంత**

ప్రజలకు రక్షణ కల్పించమని ప్రభుత్వం పోలీసులను పెట్టండి సమస్య వచ్చినప్పుడు పోలీస్ స్టేషన్ ని ఆశ్రయిస్తే ఎటువంటి ఇబ్బందులు ఎన్నో జరిగాయని నవపేట్ మండలంలో ఉన్నటువంటి ప్రజలు తెలుపుతున్నారు. ఈ ఒక్క విషయంలోనే కాదు ఇంకెన్నో సందర్భాలలో ఇలానే మాట్లాడుతారు అని వాళ్ళ తెలిపారు. వారిపై ఎటువంటి చరువ తీసుకోవట్లేదు అంటే రాజకీయం చేస్తున్నటువంటి మిస్సయిపై ఇంకెవరు యాక్షన్ తీసుకుంటారు. చట్టం ఎవరికి చుట్టం కాదు.. అది ఒక అధికారి అయిన ప్రజలు అయిన ఒకటి ఇటువంటి పరిస్థితి నవపేట్ పోలీస్ స్టేషన్లో చోటుచేసుకుంది. ఎస్సై అరుణ్ కుమార్ గౌడ్ పై తక్షణమే చొరవ తీసుకోవాలని తీసుకోవాలి.

# నెహ్రూకప్ విజేత కేఎన్‌ఆర్ లెవెన్ భద్రాచలం జట్టు




**భద్రాచలం, జనవరి 05(ప్రజాక్షేత్రం):**

భద్రాచలం పుణ్యక్షేత్రంలో 29 సంవత్సరాల పాటు నెహ్రూ కప్ పోటీలు నిర్వహించటం అభినందనీయమని నెహ్రు కప్ నిర్వాహకులను తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ వీరయ్య అభినందించారు. స్థానిక జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో నెహ్రూ కప్ ముగింపు వేడుకలో నెహ్రు కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి,వాతాడి దుర్గా అశోక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఇటువంటి క్రికెట్ పోటీల నిర్వహణ ద్వారా ఎందరో యువ క్రికెట్ క్రీడాకారులు వెలుగులోకి వస్తారని తెలిపారు. భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదాన అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నెహ్రూ క్రికెట్ టోర్నమెంట్ను నిరాటంకంగా నిర్వహించాలని, ఇందుకు తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. నెహ్రూ కప్ లో విజేతగా నిలిచిన కేఎన్ఆర్ భద్రాచలం జట్టుకు విన్నర్స్ ట్రోఫీని, రన్నర్స్ గా నిలిచిన డార్క్ లేవన్ కొత్తగూడెం జట్టుకు రన్నర్స్ ట్రోఫీ ని ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి పంచాక్షరయ్య చారిటబుల్ ట్రస్టు సభ్యులు వల్లూరు పల్లి వంశీ, డాక్టర్ పాల్ రాజ్ ఇంజనీరింగ్ కళాశాల తరఫున హర్షిణి , లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల తరఫున మాగంటి సూర్య, టోర్నమెంట్ గౌరవ సలహాదారులు ఎస్ కే అజీమ్, కే ఎన్ ఆర్ మార్ట్ నాగరాజు, పట్టణ ప్రముఖులు గోళ్ల భూపతిరావు, తాళ్లపూడి రాము, రంగారెడ్డి, జియో రామకృష్ణ, తోటమల్ల సురేష్ బాబు, బాచినేని రామకృష్ణ, లెక్చరర్ కామేశ్వరరావు, తమ్మళ్ల వెంకటేశ్వర రావు, అధ్యక్షులు శ్రీధర్, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్ కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున, సభ్యులు బాలమురళీకృష్ణ, సుంకర శేషుబాబు, సీతారామరాజు,ఉదయ్, విద్యా సాగర్, బిక్షం రావ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎల్. జయమాధురి, కూచిపూడి నాట్య బృందం తో కార్యక్రమం సందడిగా సాగింది. ఫైనల్స్ మ్యాచ్ వివరాలు ముందుగా టాస్ గెలిచిన డార్క్ లెవెన్ కొత్తగూడెం జట్టు ఫీల్డింగ్ ఎంచుకున్నారు.ముందుగా బ్యాటింగ్ చేసిన కే ఎన్ ఆర్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 టికెట్లు కోల్పోయి196 పరుగులు చేశారు.ఈ జట్టులోని వినయ్ గౌడ్ 53 పరుగులు,రాజు 52 పరుగులు, చాంద్ పాషా 48 పరుగులు సాధించారు. 197 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన డార్క్ లెవెన్ జట్టు 7 వికెట్లు నష్టపోయి 164 పరుగులు చేసి ఓటమి పాలయ్యారు.

# పంటలు పండించే ప్రతి రైతుకు రైతు భరోసా

- కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి



**వనపర్తి జనవరి 05(ప్రజాక్షేత్రం):**

తెలంగాణ రాష్ట్రంలో పంటలు పండించే ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద 12 వేలు ఇవ్వనుందని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో జనవరి 26 నుంచి రైతు భరోసా కింద ఎకరాకు 12000 ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద భూమిలేని వ్యవసాయ కుటుంబ రైతులందరికీ ఏడాదికి 12,000 అలాగే 10 ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న నిరుపేదలకు కొత్త రేషన్ కార్డులు జారీ చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు పాలమూరు ముద్దుబిడ్డ మాజీ ఎంపీ దివంగత నేత జైపాల్ రెడ్డి పేరు పెట్టేందుకు క్యాబినెట్ తీర్మానించినట్లు ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షులు నందిమల్ల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సాంకేతిక విద్యకు పెద్ద పీట వేస్తాం

**వనపర్తి జనవరి 05(ప్రజాక్షేత్రం):**




ఆధునిక సాంకేతిక విద్యకు తెలంగాణలో పెద్ద పీట వేస్తామని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల్ల చిన్నా రెడ్డి అన్నారు. ఆదివారం వనపర్తి శ్రీ రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో గత నెలలో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా నిర్వహించిన ఐఐటి టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతి ప్రదాన%శీ% చేసే కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ%శీ% విద్య వ్యవసాయ పారిశ్రామిక రంగంలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపాడానికి చిత్తశుద్ధితో పని చేస్తుందని,నేటి విద్యార్థులు ఆధునిక సాంకేతిక విద్యను అందిపుచ్చుకోవడానికి కష్టపడి చదివాలని పిలుపునిచ్చారు. వనపర్తినీ విద్యా రంగంలో ముందు వరుసలో నిలపడానికి విద్యాహబ్ గా మార్చుడానికి తన వంతు ప్రయత్నం చేశానన్నారు. వైద్య సాంకేతిక విద్యకు సంబంధించిన స్టడీ సర్కిల్ ఇక్కడ ఏర్పాటు చేయడానికి శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లాలో ఇలాంటి టాలెంట్ టెస్ట్ లు నిర్వహించడం అభినందనీయమని అవి విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి ఎంతో దోహదం చేస్తాయని అభిప్రాయపడ్డారు. ఇందుకోసం పిల్లలను ప్రోత్సహించడంలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల పాత్ర కూడా ఎంతో ఉందని చిన్నారెడ్డి వివరించారు.ఈ టాలెంట్ టెస్ట్ ను ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ డైరెక్టర్ దేశి రాములు యాదవ్ ఎంతైనా అభినందనీయులని ఆయన కొనియాడారు. అనంతరం విజేతలకు చిన్నారెడ్డి నగదు పారితోషికం శాలువా, జ్ఞాపికలతో సన్మానించారు. ఈనాటి కార్యక్రమంలో సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్,డిసిఇబి జిల్లా సెక్రటరీ సూర చంద్ర శేఖర్,మండల విద్యాశాఖాధికారులు మద్దిలేటి, శ్రీనివాస్ గౌడ్,%ూజ+ూ% కె.గణేష్ కుమార్,స్పెక్ట్ర ఐఐటి కృష్ణ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు సురభి శ్రీనివాస్ రావు, మహిపాల్ రెడ్డి, హరిప్రసాద్, ఆర్.శ్రీనివాస్,వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్, ఉపాధ్యాయులు షఫీ, రాజేంద్రచారి, చిత్ర, మద్దిలేటి, ప్రవీణ్, భాస్కర్ వివిధ విద్యాసంస్థల అధినేతలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.